COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 22.8.2016

## మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో ప్రైవేటు ట్రావెల్స్ అతివేగంతో అనేక ప్రమాదాలకు కారణమౌతున్నాయి. పర్మిట్ రూల్స్‌కు విరుద్ధంగా నడుపుతున్న అక్రమ వాహనాలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర క్రీడా విధానాన్ని రూపొందించాలి

**- సిపిఐ(యం) డిమాండ్**

భారత దేశానికి రెండు పతకాలు సాధించిన పి.వి.సింధు మరియు సాక్షి మాలిక్‌లకు సిపిఐ(యం) అభినందనలు తెలుపుతున్నది. 2016 రియో ఒలింపిక్స్ క్రీడలు ముగిసాయి. సువిశాల భారతదేశం రెండు పతకాలతోనే సరిపెట్టుకోవలసి వచ్చింది. ఈ దుస్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న క్రీడా విధానమే కారణం. సమగ్రమైన క్రీడా విధానాన్ని రూపొందించి గ్రామీణ స్థాయినుండి క్రీడలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోకపోతే రాబోయే కాలంలో కూడా అంతర్జాతీయ పోటీలలో మన పరిస్థితి మెరుగుపడడం అసాధ్యం. క్రీడలకు కావలసిన మౌలిక వసతులు స్కూలు స్థాయి నుండి కల్పించాలి. అందుకు అవసరమైన నిధులు కేటాయించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)

రాష్ట్ర కార్యదర్శి